జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం. 2, జులై 2024 | 5 పేజీలు

## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్ పి అశోక్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి : జులై 1 ( ప్రజాజ్యోతి ) : జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కావున జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

### ప్రభుత్వ హాస్పిటల్ మూడు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలి


ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
సోమవారం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల మూడు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలనీ కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒక్కతో తేదీన జీతాలు వేస్తున్నామని చెప్తున్నారు. మరి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి అన్యాయం చేసేరో చెప్పాలని అన్నారు. గత మూడు నెలలుగా కార్మికులకు జీతాలు రావడం లేదని అనేక సార్లు వైద్య అధికారులకు, ఏజిల్ సంస్థ యాజమాన్యానికి చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు రుణమాఫీ ఆగస్టు లోపు చేస్తామని ప్రకటించారో అదే పద్ధతిలో మిగితా హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని అన్నారు, కౌలు రైతు లకు వర్తింప చేస్తామని అన్నారు. కౌలు రైతులకు ఎలా ఇస్తారో విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు క్వింటల్ కు 500 బోనస్ ఇవ్వాలి, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం 30 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలిస్తామని, జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలలైనా జాబ్ కేలండర్ ఎందుకివ్వలేదు? ఆ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. కనీసం 30 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1కు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ కు అవకాశం ఇవ్వాలని అన్నారు. గురుకులాల్లో టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు పెన్షన్ 2 వేల నుండి 4వేలకు పెంచి ఇస్తామని అన్నారు కానీ ఇప్పటి వరకు ఇవ్వక పొగ గత 3నెలలు నుండి పెన్షన్ రాక వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు 2500 భృతి ఇవ్వాలని అన్నారు. ఉద్యమకారులకు 250 చ. గ. స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా ప్రతి కుటుంబానికి 500 కె గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇవ్వాలి.విద్యాజ్యోతి పథకం అమలు చేసి ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 10%ష్ట% పాసైత్ 10వేలు ఇస్తామని అన్నారు తక్షణమే అమలు చెయ్యాలని అన్నారు.ఇల్లు లేని వారికీ 5 లక్షలు ఇవ్వాలి ఇంటి స్థలం లేని వారికీ స్థలం మరియు 5లక్షలు ఇల్లు నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలనీ కోరుతున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావడానికి అనేక హామీలు ఇచ్చింది. అధికారంలో కి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు షరతులు పెట్టుతున్నారు ఇది సరైంది కాదని భవిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు పెట్టకుండా అన్నిరకాల ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. లేదంటే అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపులు ఇస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, ప్రశాంత్ కుమార్, బేక్కంటి రమేష్, బద్రి నేత, కార్మిక సంఘ నాయకులు అరుణ్, కళావతి, శారదా సరళ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు :44**
**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల ప్రతినిధి : జులై 1 ( ప్రజాజ్యోతి ) :
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు రాంబాబు, రఘువరన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 44 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, రఘువరన్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 3న హైదారాబాద్‌లో
# రౌండ్ టేబుల్ సమావేశం

**హాజరుకానున్న హరగోపాల్,కోదండ రాం**
**హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్**

గోదావరిఖని , జులై 1, (ప్రజాజ్యోతి)
బొగ్గు బ్లాక్ ల వేలంపై అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐ ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ ఆరోపించారు.సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోనీ హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2015లో ఎం ఎం డి ఆర్ చట్టానికి మద్దతు పలికిన బిఆర్ ఎస్ ప్రభుత్వం అనంతరం వ్యతిరేకించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకించినప్పటికీ అధికారం వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం వేలంలో పాల్గొ న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మొదటి నుంచి వేలంపాటను వ్యతిరేకిస్తున్నామని,వేలానికి వ్యతిరేకంగా తాము 10 రోజుల క్రితం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని వారు తెలిపారు. తాము చేపట్టిన ఉద్యమాన్ని నీరు గార్చేందుకు గెలిచిన సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. వేలానికి వ్యతిరేకంగా ఈనెల 3న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి పౌర హక్కుల సంఘం జాతీయ నాయకులు హరగోపాల్ ,ఎక్స్ ఎమ్మెల్సీ రాములు నాయక్,టీఎస్ యుఎస్ గౌరవ అధ్యక్షులు కోదండరాం ,ఐఎఫ్టియు జాతీయ నాయకులు బూర్గుల ప్రదీప్ తో పాటు ఇతర నాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్టు చెప్పారు. కలిసి వచ్చే కార్మిక సంఘాలతో తాము వేలానికి వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. విలేకరుల ఈ సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు నరేష్, ఐఎఫ్టియు నాయకులు రాజేందర్, శేఖర్, ఏఐఎఫ్టియు నాయకులు రాములు, పోచమల్లు, రాయమల్లు, టిఎన్టియుసి నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ ,నిమ్మకాయల ఏడుకొండలు, నగునూరి రాజయ్య, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు కుమారస్వామి పాల్గొన్నారు.



# ఇక నుంచి రామగుండానికి మంచి రోజులే

**38వ డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే**

**గోదావరిఖని , జులై 1 (ప్రజాజ్యోతి)**

రామగుండం నగరానికి మంచి రోజులు వచ్చాయని రామగుండం ఎం ఎల్ ఏ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్ , వివిధ విభాగాల అధికారులతో కలసి 38 వ డివిజన్ ఇందిరా నగర్ , సంజయ్ గాంధీ నగర్ , శాంతి నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగర అభివృద్ధి కోసం రూ.100 కోట్ల పనులకు టెండర్లు ఆహ్వానించామన్నారు. మరో రూ.20 కోట్ల పనులు వివిధ దశలలో ఉన్నాయని,నగరంలో వసతుల కల్పనలో సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర పరిశ్రమలను భాగస్వాములను చేసి ఆయా సంస్థల సి ఎస్ ఆర్ నిధులతో కూడా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.త్వరలో ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉన్న పేద వారికి రూ.5లక్షలు మంజూరు చేస్తామని,యాజమనులు తమ ఖాళీ స్థలంలో పెరిగిన పొదలు , తుప్పలు , పిచ్చి చెట్లను వెంటనే తొలగించుకోవాలని సూచించారు. రోడ్డుకు అడ్డంగా పెరిగిన కొమ్మలు , చెట్లను తొలగించి రహదారులు విశాలంగా ఉండేటట్లు చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.వర్షాకాలంలో వరద నీరు ఇంట్లోకి రాకుండా కాలువలన్నీ సాఫీగా ప్రవహించేలా పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ అధికారులను ఆదేశించారు. పెద్ద కాలువను ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ నిర్మించాలని ఆదేశించారు.సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో అప్రోచ్ రోడ్డు నిర్మించాలని , పార్కు ఏర్పాటు చేయాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఆదేశించారు.ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ టి పి సి సంస్థల సహకారంతో ఇందిరా నగర్ చౌరస్తా నుండి గౌతమి నగర్ చౌరస్తా వరకు డివైడర్ నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,దశల వారీగా అన్ని వీధుల్లోనూ రోడ్లు నిర్మించాలని,ఇందిరా నగర్ లో రోడ్డు మధ్యలో ఉన్న బోర్ వెల్ తొలగించి ప్రక్కకు మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్ లో అవసరమైన చోట్ల కొత్త స్తంభాలు , ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి వీధి దీపాలు అమర్చాలని,



సంజయ్ గాంధీ నగర్ ఆటో స్టాండ్ వద్ద సమస్యలపై ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు . ప్రజలు , డివిజన్ నాయకులు , స్థానిక కార్పొరేటర్ దృష్టికి తెచ్చిన సమస్యలపై స్పందించి స%శీ%బందిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కాగా బస్సులో పాటశాల కు వెళ్తున్న విద్యార్థులతో కరచాలనం చేసి ఎం ఎల్ ఎ వారిని ఉత్సాహ పరిచారు. శాంతి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాటశాల విద్యార్థుల ఉత్సాహాన్ని గమనించి పాటశాలలోనికి వెళ్ళి విద్యార్థుల సంఖ్య, సౌకర్యాలు , ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన%శీ%తరం శ్రీ చైతన్య పాటశాల ప్రహరీ ఎదురుగా ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జంగపల్లి సరోజన , కార్పొరేటర్లు మహంకాళి స్వామి ,బొంతల రాజేష్ , ముస్తఫా, నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ , ఇ ఇ రామన్ , రామగుండం తహశీల్దార్ కుమార స్వామి , డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కృపాభాయ్ , ఆర్ ఎఫ్ సి ఎల్ మేనేజర్ మయా%శీ%క్ ధావన్ , ఎన్ టి సి సి అధికారి చంద్ర , ట్రాన్స్ కో ఎ ఇ జహ%శీ%గీర్ మాజీ మేయర్ జాలి రాజమణి , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , దీటి బాలరాజు , విశ్వ తేజ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**వెంట వెంటనే పరిష్కరించాలి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజావాణిలో 370 దరఖాస్తుల స్వీకరణ**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చే ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తులను పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 370 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 50, డిపిఓ కార్యాలయానికి 26, పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 13, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 16, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 11, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ కార్యాలయానికి 16, మానకొండూర్ తహసిల్దార్ కార్యాలయానికి 18, కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 14, వీణవంకలో 13, తిమ్మాపూర్ 11, కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి..** ధరణి పెండింగ్ దరఖాస్తులను తహసిల్దార్లు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తహసిల్దార్ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 100% పూర్తి చేయాలని, వీటి పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఒక అప్లికేషన్ పెండింగ్లో



ఉండవద్దని పేర్కొన్నారు.

**ఎంబీ రికార్డులు పూర్తి చేయండి..** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటికి సంబంధించిన ఎంబి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రికార్డులు పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు త్వరలో అందిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించిన మెజర్మెంట్లు పక్కగా తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పీ పవన్ కుమార్, కరీంనగర్, మానకొండూర్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, కలెక్టరేట్ ఏవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సౌకర్యాలు కల్పించండి

**ప్రజావాణిలో విన్నవించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల పట్టణ పెద్దూరు రెండవ బైపాస్ రోడ్ లో గల నివసిస్తున్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు సౌకర్యాలు కల్పించాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ విన్నవించుకున్నారు. గత ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చివరి విడతలో లబ్ధిదారులకు అందజేశారు. కానీ వాటిలో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక వసతులైన నీటి సరఫరా జరగడంలేదని, బోర్లు ఉన్న వాటిలో మోటర్లు బిగించలేదని అన్నారు. విద్యార్థులు పురుషులు గృహిణులు అనేక పనుల నిమిత్తం పట్టణానికి వెళ్లి రావడానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ లు ఉన్న ప్రాంతంలో వీధి దీపాలు కూడా వెలగడం లేదని, అవి వెలిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. పంపిణీ చేసిన ఇండ్లలో అన్ని కులాల వారు నివసిస్తున్నందున దేవాలయ ఏర్పాటుకు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని వారు కోరారు.



# అన్ని వివరాలతో సిద్ధంగా ఉండండి

**అదనపు కలెక్టర్(రెవెన్యూ), లక్ష్మి కిరణ్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ జిల్లా పర్యటన నేపథ్యంలో అన్ని వివరాలను అధికారులు అంతా సిద్ధం చేసి ఉంచాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు అన్ని శాఖల అధికారులతో జాతీయ కమిషన్ సభ్యులు సమీక్ష నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు అధికారులు ఎస్సీ సంక్షేమం, పథకాల అమలు తీరు.. లబ్ధిదారుల వివరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు అన్ని వివరాలు సమగ్రంగా సేకరించి ఉండాలని సూచించారు. ఏ శాఖకు సంబంధించిన అధికారులు ఆ శాఖకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పవన్ కుమార్, డిపిఓ రవీందర్, సిపిఓ కొమురయ్య, సోషల్ వెల్ఫేర్ ఇన్చార్జి డిడి హమీద్, ఎల్ డి ఎం ఆంజనేయులు, డిఈవో జనార్దన్ రావు, జిల్లా వైద్యాధికారి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

సోమవారం కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 200 మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఎన్.రావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ వ్యవహరించగా రిజిస్టర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం వరప్రసాద్ గారు విశిష్ట అతిథిగా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ మనోహర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ డి హరికాంత్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎస్వి శ్రీరంగప్రసాద్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులచేత మొక్కలు నాటించి వాటిని పరిరక్షించే బాధ్యత అప్పగించి మొక్కల యొక్క విశిష్టతను వాళ్లకు వివరించి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించే బాధ్యత నిర్వర్తించి సమాజ శ్రేయస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవ సందర్భంగా డాక్టర్లు సమాజసేవలో తోడ్పడినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ బి.యన్ రావు గారిని రిజిస్టర్ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కంచు తిరుపతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో అధ్యాపకులు డాక్టర్ మనోజ్ కుమార్, బండ నరేష్, డాక్టర్ బి పరుశు రాములు, ఏం కామ్, ఎంబీఏ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వృద్ధుడికి వినికిడి యంత్రాల అందజేత

**కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన వృద్ధుడు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధుడికి చేయూతను అందించారు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు. సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ కు చెందిన బూర రవీందర్హావినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి రవీందర్ వచ్చి తన సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ అతడికి వినికిడి యంత్రాలు ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం కు సూచించగా, రెండు చెవులకు రెండు వినికిడి యంత్రాలు అందజేశారు. తన సమస్యను పరిష్కరించిన కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీడబ్ల్యూఓకు బూర రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.



# జగిత్యాలలో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయసమ్మేళనం





## కార్యకర్తలు అధైర్యపడొద్దు, అండగా ఉంటాం
## జగిత్యాలకు పట్టిన శని పోయింది
## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

**జగిత్యాల ప్రతినిధి : జులై 1 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉందని జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారని, కష్టాలు వచ్చినప్పుడే నాయకుల విలువ తెలుస్తుందన్నారు జగిత్యాలలో కార్యకర్తలందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హయాంలోని కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసింది అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని,2015 లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు తెలంగాణను నడిపియ్యలేక పోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్‌ను పడగొట్టే ప్రయత్నం చేశారు ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు రేవంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలె? ఎవరు పిచ్చి కుక్క? ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్‌ను కొట్టాలా? రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేపించు వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు.. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్‌లోనే చెప్పిండు అని అన్నారు పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలె వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు బిఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు బిఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది.. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు ? మోడీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమిలో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది ఒక్క బిఆర్ఎస్‌కు మాత్రమే కాదు.. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్‌లకు కూడా ఎదురుదెబ్బ తగిలింది రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇప్పుడిప్పుడే ఒక్కో అంశం అర్థమవుతోందని, రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన బిఆర్ఎస్‌ను బద్నాం చేశాడు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నాడు కానీ ఇప్పుడు అసలు విషయం తెలుస్తోంది.. ఓయూ విద్యార్థులు నిరసన మొదలుపెట్టారన్నారు. మోతీలాల్ అనే విద్యార్థి దీక్ష చేస్తుంటే పరామర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్సీని తరిమి కొట్టారు ఈ ఆరు నెలల్లో ఏం అభివృద్ధి జరిగింది.. అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నారు మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బిఆర్ఎస్ గెలుస్తుందన్నారు. తెలంగాణ తెచ్చింది.. తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆర్.. ఇది చరిత్ర.. ఈ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు ప్రజలకు ఎన్నో ఆశలు పెట్టే విధంగా హామీలు ఇవ్వటం కారణంగా మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు డిసెంబర్ 9 రుణమాఫీ అన్నారు ఏడు నెలలు అయ్యింది. టైమ్‌పాస్ చేస్తున్నారు వృద్ధులకు 4 వేలు, రైతులకు రైతు భరోసా రూ. 15,000, మహిళలకు రూ. 2,500 అంటూ నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చారు ఒకటి కాదు రెండు కాదు 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడు అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడు ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు ఒక్కో ఎమ్మెల్యేను చేర్చుకుంటూ బిఆర్ఎస్ ఖతం అయిపోయిందంటూ పుకార్లు పట్టిస్తున్నాడు. ఆయన మీడియాలో ఏదేదో కథనాలు రాయించుకుంటున్నాడు కానీ బిఆర్ఎస్ మళ్లీ గెలవటం ఖాయం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్,జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ రాజేశం గౌడ్,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ ఎమ్మెల్యే లు విద్యా సాగర్ రావు, సుంకె రవిశంకర్, కోరుకంటి చందర్,బాజీ రెడ్డి గోవర్ధన్ రెడ్డి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

## చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
## బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి
## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

జూలై 1 నుండి 31జూలై2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో జిల్లాలో రెండు టీమ్ లను ఏర్పాటు చేసి వాటి సమన్వయంతో విధులు నిర్వర్తించి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాడం జరుగుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్-%ళ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ,0-18సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాల కార్మికులు వారు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో పనిచేస్తూ మరియు వదిలివేయబడిన పిల్లలు, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఎవరైనా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుందని. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని అన్నారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్య మవుతుందని, ఆదే దిశగా అధికారు ల సమన్వయం తో పక్కా ప్రణాళిక రుపొ ందించుకొని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098,డయల్ 100కు గాని పోలీస్ లకు సమాచారం అందించాలని ,ఈ ట్రోల్ ఫ్రీ నంబర్స్ 24/7 అందుబాటులో ఉంటాయని తెలిపారు.చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కారించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు
## ప్రజావాణి లో 196 దరఖాస్తుల స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖకు 95,హాండ్లూమ్స్ %ద% టెక్స్టైల్స్ 1, డి సర్వే 1, ఎడ్యుకేషన్ 7, ఉపాధి కల్పన శాఖకు 8, ఫారెస్ట్ 1, సివిల్ సప్లై 1, డి.ఎం.హెచ్. ఓ., 6, డి.పి. ఓ. 7, డి.అర్ డి. ఓ.7, డి. డబ్ల్యూ. ఓ.1, అర్.టీ.సి.1, ఎస్సీ కార్పొరేషన్ 2, మిషన్ భగీరథ 1, పంచాయితి రాజ్ 3, 2బి.హెచ్. కే. 1, ఎల్.డి.ఎం.1, ఎం.డి.సెస్ 12, ఎం.పి.డి. ఓ.లు చందుర్తి 1,గంబిరావుపేట్2, కొనరావుపేట 1,తంగళ్ళ పల్లి 1,వేములవాడ2, సిరిసిల్ల మున్సిపల్ 19, వేములవాడ మున్సిపల్ 1, ఎస్.డి.సి.7, పోలీస్ 6,ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 196 దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా 15 వార్షికోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, జులై 1 ( ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో 15వ వార్షికోత్సవ వేడుకలు, కనుల పండుగగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుండి ఆలయంలో వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం నిర్వహించారు. సాయిబాబాకు పల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేపట్టారు పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు చేరుకొని సాయిబాబా ప్రత్యేక భజనలు నిర్వహించారు. సాయిబాబాను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ అర్చక బృందం ప్రత్యేక ఆశీర్వచనం అందించి సన్మానించారు. మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటీ కలెక్టర్ ఉమా రాణి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు ఆశీర్వచనం అందించగా స్థానిక రైస్ మిల్లర్ యజమాన్యం డిప్యూటీ కలెక్టర్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం సాయిబాబా రథోత్సవం మహిళ భక్తుల కోలాటాల తో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగునూరి అశోక్ కుమార్, ఎడవల్లి రాంరెడ్డి, పల్ల మురళీధర్ మాధురి, మాధురి ప్రసాద్, చకిలం మారుతి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, జూలూరి అశోక్, సంజీవ్, వైకుంఠం, పల్ల కిషన్, బుర్ర శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, పెగడ చందు, తుమ్మ రాజ్ కుమార్, శెట్టి శ్రీనివాస్, బొమ్మిదేని రాజేష్, వెంగళ గిరి, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పలువురు పాల్గొన్నారు.



# పాలన ఇక ప్రత్యేకమే

**– 4న ముగియనున్న మండల పరిషత్ పాలకవర్గ పదవీకాలం**

**– ప్రత్యేక అధికారులతోనే స్థానిక పరిపాలన**

**రామగిరి, జూలై 01 (ప్రజాజ్యోతి) :**

మండల పరిషత్ పాలకవర్గ పదవీకాలం ఈ నెల 4తో ముగియనుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీకాలం ఫిబ్రవరి 2తో ముగియగా, గ్రామ పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరపడం వీలు కానందున ప్రభుత్వం ప్రత్యేక అధికారుల్ని నియమించింది. తాజాగా జిల్లా, మండల పరిషత్‌లకు కూడా పాలకవర్గాల కాలం ముగియనున్నందున ప్రత్యేక పాలన వచ్చే అవకాశముంది. జాతీయ ఉపాధి హామీ, 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్ ఇలా అనేక పద్దుల ద్వారా వచ్చే నిధులతో చేపట్టే పనులకు జిల్లా, మండల పరిషత్ లోకల్ బాడీల తీర్మానాలు కావాల్సి ఉంటుంది. ఎందుకు మండలం పరిషత్ పాలకవర్గం లేకపోవడంతో విధిగా ప్రత్యేక అధికారుల్ని నియమించాల్సి ఉండనుంది. మండలంలో 12 ఎంపీటీసీలు ఒక కో–ఆప్షన్ మెంబర్ తో కలిపి మంది ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఉన్నారు. ఇందులో ప్రస్తుతం ఎంపీపీ గా కాంగ్రెస్ పార్టీ కి చెందిన బుధవారం పేట అరెల్లీ దెవక్క కొమురయ్య గౌడ్ ఉండగా, వైస్‌ఎంపిపిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కాపరబొయిన శ్రీదేవి భాస్కర్, జెడ్పీటీసీగా మ్యాధవరవెని శారద కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. కాగ ఈ నెల4తో ముగియనున్న వారి4 పదవీకాలంతో జిల్లా పరిషత్‌లకు జెడ్పీ సీఈఓలు, మండల పరిషత్‌లకు ఎంపీడీఓలు పరిపాలనా వ్యవహారాలు చూస్తారు. వారినే ప్రత్యేక అధికారులుగా పెడతారా..? లేక వివిధ శాఖల జిల్లా అధికారులకి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలిస్తారా..? అనేది వేచి చూడాలి. మరో రెండు నెలలు గడిస్తే మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీ కాలం కూడా ముగియనుంది. రాష్ట్రంలో బీసీ కుల గణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల మార్పు వంటి కారణాలతో లోకల్‌బాడీ ఎన్నికలు జరగడం లేదని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలు జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ :** ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఎన్నికలకు సిద్ధమైనప్పటికీ ఎన్నికల నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం ఉండకపోవచ్చు. రిజర్వేషన్లు, ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. వీటికి రెండు నెలలు




సమయం పట్టే అవకాశం ఉంది. కనుక ఇప్పట్లో ఎన్నికలు లేనట్లుగానే కన్పిస్తోంది. ఎన్నికల మాట అటుంచితే పోటీకి తహతహలాడుతున్న అభ్యర్థులను రిజర్వేషన్ల అంశం ఆందోళనకు గురిచేస్తోంది. పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ లు, ఎంపిటీసీలు, జెడ్పీటీసీలకు పదేళ్ల పాటు ఒకే రిజర్వేషన్ కొనసాగేలా చట్టం చేసింది. దాని ప్రకారంగానే 2019లో ఎన్నికలు నిర్వహించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి సర్కారు ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారంగానే ఎన్నికలు నిర్వహిస్తుందా? లేక చట్టసవరణతో కొత్త రిజర్వేషన్లను ప్రకటిస్తుందా? అనేదానిపై అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీసీ కుల గణనకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ల సవరణ అనివార్యమనే భావన కూడా రాజకీయ పార్టీల్లో వ్యక్తమవుతోంది. అయితే ప్రభుత్వం ఏదైనా ప్రకటన చేస్తే తప్ప దీనిపై స్పష్టత వచ్చే అవకాశం కన్పించడం లేదు.

**ప్రత్యేక అధికారులుగా జిల్లా స్థాయి అధికారులు :** ప్రత్యేకాధికారుల పాలన అనివార్యం కానుండడంతో ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రానప్పటికీ జిల్లా యంత్రాంగం ఆదిశగా ముందుగానే కసరత్తు ప్రారంభించింది. జిల్లా పరిషత్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక మండల పరిషత్లకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించనున్నారు. ఇప్పటికే అన్ని మండలాలకు ఏదో ఒక శాఖ జిల్లాస్థాయి అధికారి మండల ప్రత్యేకాధికారిగా ప్రభుత్వ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్నారు. దీంతో వారినే మండల పరిషత్లకు ప్రత్యేకాధికారిగా నియమిస్తారా? లేక మరో జిల్లాస్థాయి అధికారికి బాధ్యతలు అప్పగిస్తారా? అనేదీ త్వరలోనే తేలనుంది.

# రైతు భరోసా అమలు కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సేకరణ

**ముత్తారం జులై ,01 (ప్రజా జ్యోతి)**




సోమవారం రోజు మండల లోరైతు భరోసా కార్యక్రమం, జిల్లా ఇంచార్జి డీసీవో రామానుజా చార్యులు, పీఏసీఎస్ చైర్మన్ యాదగిరి రావుల ఆధ్వర్యంలో రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ ఐదు ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన విధాన్ని కాకుండా కొత్త విధానంతో అమలు చేయాలన్నారు అదే విధంగా ముత్తారం పీఏ సీఎస్ లో ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు దొడ్డు రకం ధాన్యం కంటే సన్న రకాలు పండించాలని చెబుతున్నారని అలాంటప్పుడు సన్న రకాలను ఏ గ్రేడ్ లో ఎందుకు చేర్చడం లేదని అడిగారు. ప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్బంగా డీసీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు చెప్పిన ప్రతి మాటను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని తెలిపారు. రైతులు సహకార సంఘం ను బలోపేతం చేసుకోవాలని ఇది మీ సంఘం అని ఆయన అన్నారు. ఈకార్యక్రమం లో ఏవో చిందం శ్రీకాంత్, సీఈవో ప్రసాద్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామానికి చెందిన వ్యక్తి రైలు కిందపడి దుర్మరణం



**ముత్తారం జులై ,01 (ప్రజా జ్యోతి)** ముత్తారం గ్రామానికి చెందిన ఆకుల మొగిలి (45) సోమవారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైలు కిందపడి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రైల్వే గేట్ వద్ద సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య సమత, ఇద్దరు కుమారులు అజయ్, సతీష్ ఉన్నారు. మృతదేహం వద్ద బంధువుల రోదనలు పలువురిని కలిసివేసాయి.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి అశోక్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి : జులై 1 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎస్ పి స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో,రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5%ూ% అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఞ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా




ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు, మెట్ పల్లి సీ.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐలు అనిల్,చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు...అమ్మ చూపు సజీవం..

- **అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**
- **నేత్రాలను సేకరించిన ఎల్ వి పి టెక్నీషియన్ లక్ష్మణ్**

**జమ్మికుంట, జులై1( ప్రజా జ్యోతి):**

అమ్మ మృతి చెందినప్పటికీ, ఆమె చూపు మాత్రం సుజీవంగానే ఉంది. నేత్రదానంతో ఇద్దరు అంధులకు కుటుంబ సభ్యులు చూపును ప్రసాదించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెం కి చెందిన ముక్కా స్వరూప హార్ట్ ఎటాక్ తో సోమవారం తెల్లవారుజామున మరణించగా వారి సమీప బంధువైన వెంకన్న ,సదాశయ ఫౌండేషన్ సభ్యుడు నేత్రదానంపై అవగాహన కల్పించగా నేత్రదానానికి ఒప్పుకోవడంతో, కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్ వి పి టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు.. దీనితో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త ముక్కా కృష్ణమూర్తి, కుమారుడు కోడలు శ్రవణ్ కుమార్, శిరీష లకు, కూతుర్లు అల్లుండ్లు శైలజ,రాజు..సరిత,వివేక్ లకు అవగాహన కల్పించిన డీలర్ వెంకన్నకు



సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు పాల్గొన్నారు..

# కరీంనగర్ జిల్లాలో డయాగ్నొస్టిక్ సెంటర్ స్కానింగ్ సెంటర్లు అధిక ఫీజులను తగ్గించాలి

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్.**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కరీంనగర్ లో ఉన్నటువంటి డయాగ్నస్టిక్ సెంటర్,స్కానింగ్ సెంటర్ లు అధిక ధరలు పెంచి మధ్యతరగతి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న స్కానింగ్ సెంటర్ ల యాజమాన్యలపైన విచారణ చేయాలని పెరిగిన స్కానింగ్ ఫీజులను తగ్గించాలని ఆయనకోరారు. సోమవారం రోజున అధిక ఫీజులు తగ్గించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ కరీంనగర్ లో విచ్చల విడిగా స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని ఆఫర్ ల పేరుతో ఆర్ఎంపీపీ ఎంపీల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విచ్చలవిడిగా అనుమతులు లేకుండా ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా సరియైన పార్కింగ్ స్థలాలు లేకుండా, మంచినీటి, వెయిటింగ్ హాల్ లేకుండా, చిన్నచిన్న గదులలో ఏర్పాటు చేసుకొని, సరియైన వసతులపైన దృష్టి సారించకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు డిమాండ్ చేశారు. వెంటనే స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్లో ఫీజులు తగ్గించలేని ఎడల ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్కానింగ్ సెంటర్ల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ప్రజాకవి సత్యంగౌడ్ కు జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కార ప్రధానం



**జమ్మికుంట, జూలై1( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, డాక్టర్ నాగుల సత్యం గౌడ్ కు జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారాన్ని అందుకున్నారు. మాజీ ప్రధాని భారతరత్న పి.వి నరసింహారావు జయంతి ఉత్సవాలు 2024 సంవత్సరంను పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ సంస్థ, విశ్వకర్మ వేద పురోహిత పాఠశాల వేములవాడ, శ్రీ విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, వివిధ సంస్థల అధ్యక్షులు సత్యగౌడ్ సామాజిక సేవలు, వారి రచనలు, ఆధ్యాత్మిక బోధనలు గుర్తించి వీరిని జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఆదివారం రోజున సత్యంగౌడ్ కు పట్టు శాలువా కప్పి, జ్ఞాపకను అందజేసి, గురు కిరీటాన్ని గోల్డ్ మెడల్ను దరింపజేసి, జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారంతో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, ఆరోజు సభాధ్యక్షులు శాంతి కృష్ణ సంస్థ వ్యవస్థాపకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత, సరస్వతి మాత ఉపాసకులు బ్రహ్మశ్రీ విశ్వ కళ విరాట్ డాక్టర్ వంగల శాంతి కృష్ణచార్యులతోపాటు ముఖ్య అతిథులు .. ప్రముఖ హాస్య నటి కిరీట మరియు సినీ నటులు, ఆర్ఎస్ నంద, బ్రహ్మశ్రీ ఆర్ఎస్ భాస్కరాచార్యులుశర్మ,, ఆర్ఎస్ డాక్టర్ వనబోజు మోహన్ రావు, శ్రీ అక్కనపల్లి యాదగిరి గౌడ్, శ్రీమతి వెంపటి శ్రావణి, సిహెచ్ జయలక్ష్మి, శ్రీ వీలు రమేష్ ,శ్రీ వనవోజు మోహన్ రావు, నంద చంద్రకుమార్, బ్రహ్మశ్రీ కన్నకంటి వెంకటరమణ , శ్రీమతి డాక్టర్ గాయత్రి సురేష్ రెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ ఎస్ అనిల్ కుమార్ శర్మ, సౌత్ ఇండియా చైర్మన్ నేషనల్ సోషల్ వర్క్స్ ఆర్గనైజేషన్, కటకం రాజేంద్రప్రసాద్, పెందట సోము, రంగశెట్టి రమేష్, అడ్డంకి కృష్ణమాచారి, మానపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ పాడి శెట్టి విష్ణువర్ధన్, బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్ర చార్యులు, పాడిశెట్టి గోపి నాదాచార్యులు, జిలకర వెంకన్న, కనుగుల మోహన్,, తాళ్లపల్లి స్వాతిక, వేములవాడ రాధిక, ప్రముఖ కవి రచయిత కృష్ణమాచార్య, కళాకారుని రమాదేవి, కోమల కీర్తి, ప్రముఖ కవి రచయిత మహానటుడు తెన్నటి మాస్టర్ గౌరీ శంకర్, లక్ష్మి నరసింహ స్వామి, పోలిశెట్టి విష్ణువర్ధన్, , కవి రచయిత నటులు దీక్షితులు, మోహన్ రావు, ప్రముఖ కవి రచయిత ఎస్ ఎఫ్ ఎస్ కొండ మోహన్ రావు, డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు, ప్రముఖులు విద్యావేత్తలు, నాయకులు సత్యం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు రాజకుమార్ తో పాటు పలువురు ప్రముఖులు మాట్లాడుతూ...సత్యంగౌడ్ సామాజిక సేవలు, వారి సామాజిక రచనలు, ఆధ్యాత్మిక బోధనలు ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోరుతూ.. వారి ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా ఎదిగి, చదువుతో పాటు, సమాజ సేవలో భాగస్వాములై, మనం ఏర్పరచుకున్న మానవతా విలువలు పెంపొందించుకోవాలనే పలు ప్రధాన అంశాల మీద సెమినార్లు ఇస్తున్న సత్యం గౌడ్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం సత్యంగాడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సేవ దృక్పదాన్ని అలవర్చుకొని మానవ జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. స్వలాభం సంతృప్తి ప్రధానం కాదని, సాటి మనిషి మేలుకోరడంలోనే మానవత్వం దాగి ఉందన్నారు. ప్రతి ఒక్కరు, మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ, విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, భక్తులు ప్రొఫెసర్లు డాక్టర్లు, కళాకారులు కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- కోర్టు తీర్పు తో ప్రజా సేవలో కౌశిక్ రెడ్డి
- త్వరలో నియోజకవర్గంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, జులై 1(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్నప్పటికీ ఎమ్మెల్యే కౌశిక్ కోర్టుకు వెళ్లి.. పట్టుబట్టి కల్యాణలక్ష్మి చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కౌశిక్ తన దృష్టిలో పడితే.. వదిలాడు. ఎంతకైనా తెగిస్తాడు.. సాధించి తీరతాడు.. ఇది అయన నైజం.. మంత్రిని కూడా న్యాయపరంగా ఎదుర్కొని చెక్కులు ఇచ్చి తన పంతం నెగ్గించుకున్నారు.. అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు..కళ్యాణ లక్ష్మి చెక్కల పంపిణి విషయమై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే గా ఉన్న కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వకుండా అధికార పక్షం కట్టడి చేసింది. స్వయంగా రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఫోన్ చేసి ఎమ్మెల్యే కు చెక్కులు ఇవ్వొద్దు.. మీరే చెక్కులు ఇవ్వండి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ వాయిస్ రికార్డ్ కూడా లీక్ అయింది. దీంతో కౌశిక్ రెడ్డి హైకోర్టు ను ఆశ్రయించారు. కౌశిక్ పిటిషన్ ను పరిశీలించిన కోర్టు ప్రభుత్వ జీవోలో ఉన్న ప్రకారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 75 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అయన చాలా ఉద్వేగంగా ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వడం లేదని, ఈ పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని,




పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా కేసీఆర్ ఆదుకున్నారని, ఏదైనా కక్ష్య ఉంటే నా పై తీర్చుకోవాలి కానీ, నియోజకవర్గ ప్రజలపై కాదని, నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తానని అయన స్పష్టం చేసారు. త్వరలోనే మిగిలిన హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన లబ్దిదారులకు 400 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్థానిక ఆర్డీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఎక్స్ జెడ్పిటిసి నవీన్,ఇంద్రసేనారెడ్డి, కేడిసిసి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ కమలాపూర్ మండల మాజీ సర్పంచ్, కమలాపూర్ మండలం ఎంపీటీసీలు, కమలాపూర్ మండలం మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్**

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ప్రజల వద్ద నుండి స్వీకరించిన ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.



# రైతుబంధు పథకంపై రైతులతో సర్వ సభ్య సమావేశం



రైతుల అభిప్రాయాలు సేకరించిన పిఎసిఎస్ చైర్మన్.

**జమ్మికుంట, జూలై 1 (ప్రజా జ్యోతి ) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు అభిప్రాయ సేకరణలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు హాజరయ్యారు.. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు అమలుపై రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించిందని అందులో భాగంగానే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. రైతుబంధు ఎన్ని ఎకరాల వరకు ఇస్తే బాగుంటుందో రైతులు తెలపాలని ప్రభుత్వం ఐదు ఎకరాల లోపు ఉన్న రైతుకు రైతుబంధు ఇవ్వాలని ఆలోచనలో ఉందని దీనితో ఎంతమంది ఏకీభవిస్తున్నారో తెలపాలని కోరగా రైతుల నుండి భిన్నాభిప్రాయాలు వచ్చాయని వారు కొంతమంది 15 ఎకరాల వరకు ఇవ్వాలని మరి కొంతమంది 10 ఎకరాల వరకు ఇవ్వాలని ఎక్కువ శాతం మంది రైతులు ఐదు ఎకరాల వరకు ఇస్తే సరిపోతుందని ముఖ్యంగా ఐటి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికి రైతుబంధు ఇవ్వడం మంచిది కాదని వారు అభిప్రాయపడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్,వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి,వ్యవసాయ అధికారి మనోజ్, సొసైటీ ఆఫీసర్లు,డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్, గంజాయి వాడకంతో
# జీవితం అంధకారం

- తమ పిల్లలు ఎం చేస్తున్నారో చూడాలి
- డ్రగ్స్, గంజాయి అమ్మకం అక్రమ రవాణా నేరం
- జమ్మికుంట రూరల్ సీఐ కె కిషోర్

**జమ్మికుంట, జులై1( ప్రజా జ్యోతి):**

డ్రగ్స్ మహమ్మారిని,గంజాయి వాడకాన్ని, సైబర్ నేరాలను తరిమికొడదామని జమ్మికుంట రూరల్ సీఐ కె కిషోర్ పిలుపునిచ్చారు..సోమవారం ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఇల్లందకుంట ఎస్ఐ ఎన్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు,యువత కు మాదక ద్రవ్యాల వలన జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు... ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట రూరల్ సీఐ కె కిషోర్ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి వాడకం తో తాత్కాలిక ఉపశమనం కోసం భవిష్యత్తు అంధకారం చేసుకోకూడదని యువతకు తల్లిదండ్రులకు సూచించారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు, వాటిని అక్రమంగా రవాణా చేయడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై అవగాహన కల్పించారు. ఎక్కడైన మత్తు పదార్థాలు వాడకం జరుగుతున్నట్లయితే సమాచారం తెలియజేస్తే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు... తమ పిల్లలు ప్రతినిత్యం ఏం చేస్తున్నారో వారిపై ఓ కన్నేసి ఉండాలని లేనియెడల వారు సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందని దీని ద్వారా వారి జీవితం అంధకారంలోకి పోతుందని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎస్ ఐ ఎన్ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

